# ఆర్. పద్మశ్రీ

# కల(కా)ల స్నేహాల



పోస్టుమేన్ కోసం అదుర్దాగా ఎదురు చూస్తున్నాను. చేతిలో సినిమా పత్రిక వున్నా కళ్ళు మాత్రం వీధివైపే ఉన్నాయి. సినిమా పత్రిక తిరగేసి ఉండటం గమనించి, మాలతి-

"క్లాస్ పుస్తకాలు ఎలాగూ హస్తభూషణాలే! సినిమా పత్రిక అయినా సరిగా చదవరా బాబూ! అయినా మాంసం కోసం ఎదురు చూసే పెంపుడు కుక్కల్లాగా ఎవరి కోసంరా ఆ వెయిటింగ్?" అంది.

చెల్లెలి ఆ బ్రహ్మాండమైన ఉపమానాన్ని భరించలేక-

"నోర్ముయ్! బుద్ధి లేకుంటా" అంటూ ఇంకా ఏదో అనబోతున్నా నోరు టక్కున మూత పడింది. సైకిల్ మీద వస్తూ పోస్టుమాన్ కనబడ్డాడు.

మధూగాడింటి నుండి వచ్చి రాగానే "ఈ రోజు పోస్టొచ్చిందా?" అని ఆత్రుతగా అడిగాను.

"ఎందుకిలా అరుస్తావు!" అని గట్టిగా అరుస్తూ (!) వంటింట్లోంచి బైటికి వచ్చి ఓ కవరు నామీద విసిరేసింది మాలతి.

ఆత్రంగా పట్టుకొని, దాదాపు వణుకుతున్న వేళ్ళతో కవరు చింపాను. చిన్న ఉత్తరం. క్లుప్తంగా ఉంది. మీరు చాలా వాడుకాయ కానట్టున్నారు. వెంటనే రిప్లై వ్రాయమని అడగను. ఎందుకంటే ఎలాగూ నేను మీ ఉత్తరం కోసం ఎదురుచూస్తూంటానని తెల్సి మీరు రాస్తారని తెలుసు.

"స్వప్న"—

ఆ ఉత్తరం నా సర్టిఫికెట్లు ఉన్న ఫైల్‌లో జాగ్రత్తగా పెడ్తూంటే మాలతి ఆశ్చర్యంగా చూసింది. మరి ఆ ఉత్తరం నాకొక సర్టిఫికెట్, కాకపోతే మరేమిటి?

* * *

ఆ రోజు ఇంటర్వ్యూ.

మేఘరాజ్ అండ్ కంపెనీలో. సర్టిఫికెట్స్ తీసుకొని బయలుదేరాను. నాలాంటి పట్టువద

**నాలాంటి పట్టు వదలని విక్రమార్కులు చాలామందే ఉన్నారక్కడ. ప్యూన్ నా పేరు పిలిచాడు. నీళ్ళలో చీమలాగా భయపడ్తున్న నాకు చావు ధైర్యం వచ్చేసింది. రూమ్‌లోకి అడుగు పెట్టాను. మొత్తం ముగ్గురున్నారు రూమ్‌లో. జీవన్ ప్లీజ్ టేక్ యువర్ సీట్ అన్నాడు.**

అచ్చం చెల్లెలి ఉపమానానికి తగట్టు గుమ్మం దగ్గర నిల్చున్నాను. తేడా ఒక్కటే కుక్క తోక ఊపుతుంది.

చేతిలో వడ్డ మూడు కవర్లలో ఒకటి అక్కడిగ్గర్నుండి, మిగిలిన రెండూ మాలతి అంటే చెల్లెలి ఫ్రెండ్స్ దగ్గరనుండి పోస్టుమాన్‌ను ఉరిమి చూద్దామని తలెత్తాను. రోజూ అది అలవాటైపోయిన అతను ఈసారి త్వరంగా వెళ్ళిపోయాడు.

"శాంతి విన్ను అడిగినట్లు చెప్పమని రాసిందిరా"— మాలతి.

"ఏడిసింది!" అనుకున్నాను కసిగా. రెండో కవరు ఎక్కణ్ణుంచో అది చెప్పలేము. గుండ్రటి ఆ అక్షరాల్ని విడదీసి చక్కటి ముత్యాల దండ గుచ్చుకోవచ్చనిపించింది. ఆత్రుతగా చదవసాగాను.

జీవన్ గార్కి,

మీ లెటర్ వారంరోజుల క్రితమే అందింది. ఏమని సంబోధించాలో ఆలోచిస్తూ రెండు రోజులూ, ఏం రాయాలో ఆలోచిస్తూ మిగతా రోజులూ గడిపేసి, తెలివిలోకి వచ్చాక డేట్ చూసి షాక్ అయి నైట్ అవుట్ చేసి ఈ ఉత్తరం వ్రాసి అర్జంటుగా పోస్టు చేస్తున్నాను.

ఇక నా సంగతి. బీకామ్ ఫైనలియరు పరీక్ష రాసాను. క్లాస్ రావడం గ్యారంటీ. నా హాబీ కలం స్నేహం. మీ ఉత్తరం చాలా

లని విక్రమార్కులు చాలామందే ఉన్నారక్కడ. కొంతసేపయ్యాక ప్యూన్ నా పేరు పిలిచాడు. నీళ్ళలో చీమలాగా భయపడ్తున్న నాకు చావు ధైర్యం వచ్చేసింది. రూమ్‌లోకి అడుగు పెట్టాను. మొత్తం ముగ్గురున్నారు రూమ్‌లో.

"మిస్టర్ జీవన్! ప్లీజ్ టేక్ యువర్ సీట్" కళ్ళజోడు ముక్కు మీదకు జార్చి దానిపై నుండి చూస్తున్న గుమ్మడిలాంటి వ్యక్తి అన్నాడు.

"థాంక్యూసర్" అని కూర్చున్నాను.

"చూడండి మిస్టర్" అంటూ ఇంటర్వ్యూ మొదలుపెట్టారు

వాళ్ళడిగిన ప్రశ్నలకి తోచిన సమాధానాలు చెప్పాను.

నా సమాధానాలు వాళ్ళని ఇంప్రెస్ చేసినట్లున్నాయి.

"చివరగా ఒక ప్రశ్న మిగిలింది మిస్టర్" అన్నాడు గుమ్మడి సర్టిఫికెట్స్ ఫైల్ చూస్తూ "స్వప్న ఎవరు?"

ఉలిక్కిపడి ముందుకువంగి ఫైల్లోకి తొంగి చూశాను. ఇక ఈ ఉద్యోగం రావటం కల్లే అనుకున్నాను. కానీ...పది రోజుల తరువాత ఉద్యోగం వచ్చినట్లు ఉత్తరం వచ్చింది. ఈలోగా జీవన్‌గారి నుండి "డియర్ జీవన్" వరకూ వచ్చింది స్వప్న. స్వప్న దగ్గరనుండి వచ్చే ఉత్తరాల్లో ఎక్కువగా స్త్రీ స్వతంత్రం వగైరా చర్చలు ఉండేవి. ఇప్పుడు స్వప్న ఫోటో పర్స్‌లో లేకుండా బయటకు వెళ్ళను నేను.

• • •


స్వప్నకి ఉత్తరాలు రాయడంలోనూ, స్వప్న నుండి ఉత్తరాలు అందుకోవడంలోనూ, కొత్త ఆఫీస్ పనిలోనూ కాలం బాగా గడుస్తోంది. ఒక్కొక్కప్పుడు మనం జరిగితే బాగుండు అనుకున్న పనులు అనుకోకుండా జరిగిపోతాయి. అలాగే నాకు విజయవాడ ట్రాన్స్‌ఫర్ అయ్యింది. ఆ వార్త తెలియగానే మొదట నేను చేసిన పని స్వప్నకు ఆ విషయం ఉత్తరం వ్రాయడం. నా ఫ్రెండ్ రఘూగాడు విజయవాడలో నే రూమ్‌లో ఉంటూ ఉద్యోగం వెలగబెడుతున్నాడు వాడితో కలిసి వాడి రూమ్‌లో ఉండాలని నిశ్చయించుకున్నాను.

• • •

ప్రతీ మనిషికీ జీవితంలో కొన్ని సంఘటనలు మరుపురాని జ్ఞాపకాలుగా మిగిలిపోతాయి. ఆ రోజు నా జీవితంలో మరుపురాని దినం. స్వప్నను మొదటిసారి చూడబోతున్నాను. రైల్లో నా ఎదుటి సీటులో కూర్చున్నవాళ్ళు నిర్విచారంగా పేపర్లు చదవడంలోనూ, పేకాట ఆడడంలోనూ మునిగిపోయారు. నేను ఉత్కంఠను ఆపుకోలేక సతమతమౌతున్నా. ఈ రోజున వాళ్ళకి ఏ ప్రత్యేకతా కనిపించడంలేదు కాబోలు. విజయవాడ వచ్చింది. సూట్‌కేస్, ఎయిర్‌బాగ్ చేతిలోకి తీసుకొని క్రిందికి దిగాను. కొంతసేపటికి ఒక్కో పెట్టే వెతుక్కుంటూ ఒక అమ్మాయి మెరుపులా నా దగ్గరకు వచ్చి

"మీరు జీవన్ కదూ:" అంది.

"మీరు స్వప్న! నా ఫోటో మీకు పంపాసుగా ఇంకా డౌటేనా?" అన్నాను మెరుస్తున్న



కిళ్ళతో.

* * *

స్వప్న ఇల్లు మా రూమ్‌కి రెండు వీధుల అవతల. ప్రతిరోజు స్వప్న మా రూమ్‌కి రావడమో, నేను వాళ్ళింటికి వెళ్ళడమో జరిగేది.

అన్నెళ్ల తర్వాత ఒకరోజు....

నేను ఆఫీసునుంచి వచ్చి బాత్‌రూంలో మొహం కడుక్కుంటున్నాను బయట గదిలో శబ్దం అయ్యేసరికి ముఖం తుడుచుకుంటూ బయటకు వచ్చాను. స్వప్న నిల్చునిఉంది నా వైపు సీరియస్‌గా చూస్తూ.

"ఆశా ఎవరు?" అంది.

ఆమె చేతిలో లెటర్‌పాడ్ ఉంది. ప్రొద్దుట లెటర్ వ్రాస్తూవాస్తూ టైమ్ అయిపోవడంతో ఆఫీసుకు వెళ్ళిపోయాను. ఓ క్షణం గతుక్కుమన్నా నవ్వుతూ

"నీలాగే ఓ ఫ్రెండు" అన్నాను.

"నీలాగే అంటే నాలాంటి ఫ్రెండ్స్ చాలామంది ఉన్నారా నీకు?" అంది అదేదో పెద్ద అపచారం అయినట్లు.

"నాచురల్లీ! నాది అందరితో కలిసిపోయే తత్వం. సో, నీకు ఫ్రెండ్స్ ఎక్కువే" అన్నాను.

"గర్ల్ ఫ్రెండ్సా?" అంది వ్యంగ్యంగా.

అంత సెటైర్లు వినదగినంత అపరాధం ఏనేం చేసానో అర్థం కాలేదు.

"ఏం ఉంటే తప్పా" అన్నాను నవ్వుతూనే.

"జీవన్! నేను చాలా సీరియస్‌గా మాట్లాడుతున్నాను" అంది

"అసలు విషయం ఏమిటి చెప్పు" అన్నాను నేను.

"నువ్వు నాకు రాసినట్లే ఆమెకు లెటర్లు వ్రాస్తున్నావా?"

"అవును. సోవాట్"— నాకర్థం కాలేదు నా తప్పేమిటో?

"నువ్వు నా స్థితిలో ఉంటే తెలిసేది" అంది ఏదో కొంప మునిగిపోయినట్లు ముఖం పెట్టి.

"చూడు స్వప్నా. నేనో అమ్మాయికి లెటర్ రాసినంత మాత్రాన నీకు కలిగే నష్టం ఏమిటో నాకర్థం కావడంలేదు. అదేం తప్పుకాదే?" అన్నాను నేను.

"నువ్వు లెటర్ రాయడం తప్పుకాదు. కానీ నువ్వు నాకు లెటర్ రాసినప్పుడు ఉపయోగించిన పదాలే ఉపయోగించడం, నన్ను పొగిడినట్లే ఆమెను పొగడటం తప్పు.

"ఆశాకి రాసిన లెటరంటే నువ్వుచూసావు కానీ, కిరుణ, శిల్ప వగైరాలకు రాసినవి చూడలేదుగా"— నేను.

ఆ మాటతో నన్ను పురుగును చూసినట్లు అసహ్యంగా చూసి వెళ్ళిపోయింది. అదే ఆఖరుసారి ఆమెను చూడటం.

* * *

"అది గురూ కథ" అన్నాను మధుతో "నాకసలు ఏ ఆశా తెలియదు నిజానికి".

"ఎందుకుగురూ! ఆమెతో పరిచయం తెంచుకున్నావు?"

"పరిచయం చేసుకోవచ్చుగాని, ఈర్ష్యల వరకు వచ్చిందంటే దాన్ని తెంచుకోవడం మంచిది. ఇప్పటిక స్వప్నలో నేను కలలు కనే ఏ స్వప్నమూ లేదు. అందుకని ఆ బోరు వదిలించుకున్నాను"

"అదే విచిత్రం! సేమ్. నేనూ ఇలాగే హైదరాబాద్‌లో ఓ అమ్మాయికి లెటర్ రాసి పరిచయం చేసుకున్నాను గురూ! దానికి యిదే ముగింపు అనుకో" అన్నాడు మధు.

"హైద్రాబాద్‌లో ఎక్కడ?"

"గాంధీనగర్‌లో"

"రియల్లీ? గాంధీనగర్ అంటే మా కాలనియేగా నాకు తెలిసే ఉంటుంది.... ఎవరా అమ్మాయి? పేరేంటి?"

ఆతృతగా అడిగాను.

"మాలతి గురూ! ఇంటి నెంబరు పదిలబై ఆరూ బై రెండూ తెలుసా బాస్"

సమాధానం చెప్పడానికి నేను స్పృహలో లేను. ✱



## అలాగే వుంది!

"యూనివర్శిటీలోని మీ గదిలో దొంగలు పడ్డారు" ఎకనామిక్స్ ప్రొఫెసర్ వరంధామయ్య ఇంటికి పోలీసులు ఫోన్ చేశారు.

ప్రొఫెసర్ ఇంటి నుండి వెంటనే వచ్చారు.

గదినిండా కాగితాలు చిందరవందరగా వున్నాయి. బీరువా తెరిచి వుంది. కొన్ని ఫైల్స్ కిందపడి వున్నాయి. కుర్చీ తిరగబడి వుంది. అంతా చూసి—

"ఈ గది నుండి నేను వెళ్ళినప్పుడు ఎలా వుందో ఇప్పుడూ అలాగే వుంది!" ప్రొఫెసర్ ఆశ్చర్యంగా అన్నారు పోలీసులతో.

- కిషన (హైదరాబాద్)

